జర్నలిస్ట్

# వార్త

తెలుగు దినపత్రిక

అనుక్షణం ప్రజలపక్షం...

RNI NO :Title-Code :-TELTEL02102



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త దిన పత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా, మండల, కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను.

ఎడిటర్ : బిర్రు కరుణాకర్

Cell: 9701249103



ప్రచురణ : హైదరాబాద్, | బుధవారం 27-12-2023 | సంపుటి :01 | ఎడిటర్ : బిర్రు కరుణాకర్ | సంచిక : 03 | పేజీలు : 4 | వెల : 5-00


## ప్రశాంత్ కిషోర్ ఒక ఈవెంట్ మేనేజర్

– మంత్రి అమర్‌నాథ్



**విశాఖపట్నం: జర్నలిస్ట్ వార్త**

ప్రశాంత్ కిషోర్ ఒక ఈవెంట్ మేనేజర్ అని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 175 మంది ఎమ్మెల్యేల కంటే 5 కోట్ల మంది ప్రజల సంక్షేమమే సీఎం జగన్‌కు ముఖ్యం.నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. బీఫామ్ ఇచేవరకు ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరేనేది నిర్ధారణ కాదు. అవసరం అనుకుంటే ఎవరినైనా మార్చవచ్చు. సీటు ఇవ్వలేదని ఇంట్లో కూర్చోం.. పార్టీ జెండా మోస్తాం"అని మంత్రి అమర్‌నాథ్ పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ పార్టీ మారుతున్నారన్న విషయం నాకు తెలియదు. పార్టీ మారితే స్వయం కృపారాధమే. రాజకీయాల్లో హత్యలు ఉండవు ఆత్మహత్యలు ఉంటాయంటారు అది ఆ ఎమ్మెల్సీ విషయంలో నిజమవుతుంది" అంటూ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యాఖ్యానించారు.

# ప్రధాని మోడీని కలిసిన సిఎం రేవంత్

- డిప్యూటి భట్టితో కలసి ప్రధానితో భేటీ
- రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలు వెల్లడి
- నిధులు విడుదల చేసి ఆదుకోవాలని వినతి
- సానుకూలంగా స్పందించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్26 జర్నలిస్ట్ వార్త**

తెలంగాణ అభివృద్ధికి సహకరించాల్సిందిగా ప్రధాని మోడీని సిఎం ఏవంత్ రెడ్డి కోరారు. నిధులు విడుదల చేసి ఆదుకోవాలని అన్నారు. ఈ మేరకు డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కతో కలసి ఆయన ఢిల్లీలో ప్రధానిని ఆమన నివాసంలో కలుసుకుని వినతిపత్రం సర్పించాఉ. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో ప్రధాని మోదీని రేవంత్ రెడ్డి కలిశారు.ఇందులో భాగంగా పలు సంక్షేమ పథకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇక కేంద్రం నుంచి రావల్సిన నిధులు, పాత బకాయిలు, పెండింగ్ లో ఉన్న బిల్లులపై చర్చించారు. రేవంత్ రెడ్డి చెప్పిన వాటిని తప్పకుండా అమలు చేస్తామని మోదీ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. విభజన హామీకి



సంబంధించిన పెండింగ్ నిధులు, పెండింగ్ ప్రాజెక్టుల మంజూరు కోసం కేంద్రాన్ని అభ్యర్థించారు. రాష్ట్ర పురోగతికి అవసరమైన విన్నపాల జాబి తా పట్టుకుని రేవంత్, విక్రమార్క ఢిల్లీకి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్రానికి రావాల్సిన వివిధ రకాల గ్రాంట్లు, పెండింగ్ నిధుల గురించి ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

## ఉద్యమాంధ్రప్రదేశ్‌గా ఆంధ్రా

– హామీలు నెరవేర్చడంలో జగన్ విఫలం

–తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



వివరాలు 2లో

## దేశంలో విజృంభిస్తున్న కొత్త వైరస్

దేశవ్యాప్తంగా 412 పాజిటివ్ కేసులు నమోదు

తాజాగా ముగ్గురు మృతి



వివరాలు 2లో

## దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోడీ

- మోడీ, అమిత్‌షాల విధానాలు చేటు
- బిజెపిది రిమినల్ గవర్నమెంట్
- ఆదానీకి కట్టబెడుతున్న దేశ సంపద

సిపిఐ 99వ

- వార్షికోత్సవంలో లెఫ్ట్ నేతల మండిపాటు



వివరాలు 2లో

## పెండింగ్ నిధులు విడుదల చేస్తేనే

# మనుగడ సాధ్యం



- తెలంగాణను ఆదుకోవాలని కోరాం
- నిధులు విడుదల చేసి సాయం అందించాలని వినతి
- బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం నుంచి కాపాడాలి
- పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా
- స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయండి
- ప్రధాని మోడీని కలిసి విన్నవించినట్లు వివరించిన డిప్యూటీ సిఎం భట్టి
- సిఎం రేవంత్‌తో కలసి తెలంగాణ భవన్‌లో మీడియాకు వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబర్26 జర్నలిస్ట్ వార్త**

తెలంగాణకు రావాల్సిన ప్రయోజ నాలు, మంజూరు కావాల్సిన నిధుల గురించి ప్రధాని మోదీకి వివరించినట్లుగా తెలంగాణ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క వివరిం చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను గత ప్రభుత్వం తీసుకురాలేకపో యిందని భట్టి చెప్పారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ప్రధాని మోదీని కలి శారు. అరగంట సేపు వీరి భేటీ సాగి ంది. ఈ భేటీ తర్వాత సాయంత్రం ఢిల్లీలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క విలేకరుల సమావేశం ఏర్పాటు చేశా రు. ప్రధానితో జరిగిన సమావేశ వివ రాలను భట్టి విక్రమార్క మీడియాకు వివరించారు. అలాగే హైదరాబాద్ కు ఐటీఐఆర్, వెనుబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, స్టీల్ ప్లాంట్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం, సైనిక్ స్కూల్ వంటివాటిని మంజూరు చేయాలని ప్రధానిని కోరినట్లుగా భట్టి విక్రమార్క వివరించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వివరాలను ప్రధానికి వివరించినట్లు చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడడం కోసం తొలిసారి ప్రధాని మోదీని కలిశామని, తమ వినతులపై ప్రధాని సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క వివరించారు. బీఆర్ఎస్ చేసిన అప్పుల నుంచి బయట పడడం కోసం పెండింగ్‌లో ఉన్న నిధులను ఇవ్వాలని కోరినట్లు వెల్లడించారు. నీళ్లు – నిధులు – నియామకాల విషయంలో గత రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేసిందని అన్నారు. పదేళ్లు పాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థల్ని నాశనం చేసిందని ఆరోపించారు. ఆ లోటు నుంచి భర్తీ అవడం కోసం వెంటనే కేంద్రం నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని ప్రధానిని కోరినట్లు భట్టి చెప్పారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉంని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం.. కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నా మన్నారు. బయ్యా రంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై చర్చిం చామని తెలిపారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. పాల మూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం ఒక మేజర్ ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలని ప్రధానిని అడిగామని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుకు మంజూరు చేయాలని కోరామ న్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎవరికీ న్యాయం జరగలేదు

– రెండు హామీలు అమలు చేసి ప్రజల్లో నమ్మకం కలిగించాం

-బియ్యం రీ సైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు

-నల్లగొండలో ప్రజాపాలనపై మంత్రుల సమీక్ష



**నల్గొండ,డిసెంబర్26 జర్నలిస్ట్ వార్త**

పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. మంగళవారం నాడు నల్గొండలో ప్రజాపాలన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే రెండు హామీలు అమలు చేశామని చెప్పారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన పారదర్శకంగా చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో మొదటిసారి గెలిచినా ఎమ్మెల్యేలు కూడా రాజులా ఫీల్ అయ్యారని ఎద్దేవా చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని గర్భాలు పలికారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సెటైర్లు వేశారు. గతంలోనూ ఉమ్మడి నల్గొండ జిల్లా నేతలతో తనకు మంచి రాజకీయ సంబంధం ఉందని జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తన హయాంలో మొదలైన ప్రాజెక్టులు రోడ్ల నిర్మాణాలు మళ్లీ మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి హయాంలో పూర్తి కాబోతున్నాయని చెప్పారు.అభివృద్ధి రంగాల్లో ముందుకు తీసుకుపోతామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రాజెక్టుల వద్దే కుర్చీ వేసుకుని.. నిర్మాణ పనులను పూర్తి చేస్తామన్న వారిలా తాము ఉండమన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రి సీతక్క




ములుగు, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ములుగు నియోజకవర్గం కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మ ఆలయంలో మంగళవారం మంత్రి సీతక్క కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వారికి ఆశీర్వచన పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం గుంజేడు నుండి చిట్యాల గడ్డ వరకు 1.92 కోట్ల వ్యాయంతో మంత్రి వర్యులు సీతక్క రోడ్డు పనులు ప్రారంభించారు.

అనంతరం గుంజేడు ఆలయ అవరణంలో మంత్రి సీతక్క మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ అంకిత్ ఐఏఎస్, ఐటిడిఏ ఈఈ, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప భక్తులకు ఇబ్బందులు ఇబ్బందులు లేకుండా కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

### – మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తొర్రూర్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనే దుకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు దానసరి అనసూయ సీతక్క మంగళవారం తొర్రూర్ మీదుగా బయలుదేరారు. ఈ సందర్భంగా తొర్రూర్ పట్టణంలోని పంచముఖ నాగేంద్రస్వామి ఆలయంలో ప్రారంభించిన ప్రత్యేక పూజలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో మాట్లాడారు. కేరళలో అయ్యప్ప స్వాములు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అక్కడికి వెళ్లి వచ్చిన స్వాములు వారితో చెప్పినట్లు తెలిపారు. రానున్న మకర సంక్రాంతి పర్వదినం వరకు కేరళలోని అయ్యప్ప దేవాలయానికి భక్తుల సంఖ్య రద్దీగా పెరుగుతుందన్నారు. దూర ప్రాంతాల నుండి స్వామి దర్శనార్థమై శబరిమలై వస్తున్న అయ్యప్ప స్వాములకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా కేరళ ప్రభుత్వం జాగ్రత్త చర్యలు చేపట్టాలని అయ్యప్ప స్వాములు తరుపున విజ్ఞప్తి చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, అధికారులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తా తుమ్మల నాగేశ్వర్ రావు



ఖమ్మం భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: పేదలు, బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పాలన అందిస్తామని మంగళవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో సీపీఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయానికి వెళ్లిన మంత్రి నాయకులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల సహకారంతో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో అవకాశం వచ్చిందని అన్నారు. తనను ప్రోత్సహించిన గిరిజనుల అభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. గత పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాన్ని ఎండగట్టారని ఆరోపించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రజాస్వామ్య వ్యవస్థ కాపాడేందుకు తన గెలుపుకు కృషి చేసిన విషయాన్ని ఎప్పుడూ మర్చిపోనని ప్రస్తావించారు. గత ప్రభుత్వంలో తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎక్కువ శాతం గిరిజనులకు మౌలిక సదుపాయాల కల్పన కోసం పాటు పడిన సంగతి గుర్తు చేశారు. తన విజయానికి సహకరించిన ప్రజాపంథా నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాపంథా నాయకులు పోటు రంగారావు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ కుంభకోణాలపై సమగ్ర విచారణ చేపట్టాలి

### – ఆక్రమణకు గురైన భూములను తిరిగి స్వాధీన చేసుకోవాలి



వరంగల్ భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: కేసిఆర్ ప్రభుత్వ పాలనలో జరిగిన భూ కుంభకోణాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని మంగళవారం అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ధరణి పోర్టల్ పేరును మార్చుతూ భూమాతగా ప్రకటించారు. పోర్టల్ పేరు మారినంత మాత్రాన ఆక్రమణకు గురైన భూములు తిరిగి ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత పట్టా పాస్ బుక్కులు ఇస్తామని, సాదా బైనామా పేరా మొదలుపెట్టిన మోసాలు అంతా ఇంతా కాదన్నారు. 2020 నవంబర్లో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా కెసిఆర్ ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పెత్తందారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూ ఆక్రమణ దారులు ప్రజల భూములను ఆక్రమించి ప్రైవేటు భూములుగా మార్చుకున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దీనివల్ల గ్రామాల్లో నూతన భూస్వామ్య వర్గం ఏర్పడి, ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని అన్నారు. వీటిని గుర్తించి తిరిగి స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ధరణి పోర్టల్ వల్ల అనేక రైతు కుటుంబాలు ఆగమయ్యాయని తెలిపారు. ఒకరి భూములు మరొకరి పేరున మార్చడం, నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల రైతుల కుటుంబాల్లో విమర్శలు చోటుచేసుకుని, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురించిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వ స్వార్థపరమైన విధానాల వల్ల గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైందన్నారు. ప్రజలకు, రైతులకు జవాబుదారీ ఎవరనేది ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విఆర్ఓ వ్యవస్థను రద్దు చేయడం వల్ల రైతులు ప్రతి సమస్యకు జిల్లా కలెక్టర్, హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయాన్ని సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రజలకు అందుబా టులో సేవలు అందించే విధంగా తిరిగి గ్రామా ల్లోవీఆర్వోవ్యవస్థనుఏర్పాటుచేయాలనిడిమాండ్ చేస్తున్నారు.

## కార్యకర్తల త్యాగమే నా విజయానికి సోపానం

### – నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా
### – నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వ్యాపారస్తులు, కులసంఘాల నేతలు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు వారిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల త్యాగమే నా విజయానికి సోపానమని వారన్నారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించి, ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి కుటుంబంలో కుటుంబ సభ్యుడిని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అరాచకపు పాలన నుంచి విముక్తి కోసం ఎన్నోకష్ట నష్టాలను ఎదురీదుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి, నర్సంపేట నియోజకవర్గంలో తన విజయానికి కార్యకర్తలు ఎంతగానో శ్రమించారని వారు కొనియాడారు. అన్ని వర్గాల అభివృద్ధికి ప్రతీకగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషిచేసిన ప్రతీ కార్యకర్తకు వారు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అట్టడుగు వర్గాలకు అందే విధంగా తనతో పాటు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 99వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సీపీఐ 99వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ మండల కార్యదర్శి గాజు యాకయ్య జెండాను పార్టీ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం సిపిఐ పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. దున్నే వాడిదే భూమి అనే నినాదంతో అనేకమంది పేద ప్రజలకు భూములు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందన్నారు. ఈ వేడుకల్లో మండల నాయకులు బొట్ల శ్రీనివాస్, వర్ధన్నపేట డివిజన్ కార్యదర్శి రామకృష్ణ, సిపిఐ నాయకులు సాయిలు, మహేందర్, బండి ఉప్పలయ్య, బొమ్మర ఎల్లగౌడ్, ఐత యాకయ్య, ఐత మారయ్య, పాపిడికాయల యాకయ్య, జలగం రవి, తాటికాయల ఎల్లయ్య, ఐత రాములు, మునవత్ వీరన్న, ఐత సునిల్, కుమార్, యాదమ్మ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై మున్సిపల్ కార్యాలయంలో సమావేశం



వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం అధికారులు సమావేశమైనారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యమంపై చైర్ పర్సన్ ఆంగోతు అరుణ ఆధ్వర్యంలో కమిషనర్ ఇ. జోనా అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. 28 నుండి 6వ, తేదీ వరకు జరిగే వార్డు సభలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వార్డు కౌన్సిల్ సభ్యులు సమ్మెట సుధీర్, మంచాల రామకృష్ణ, తుమ్మల రవీందర్, మునిసిపల్ ఉద్యోగులు, మెప్మా ఉద్యోగులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరి ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### – కాంగ్రెస్ నాయకులు బక్క జడ్సన్



రాయపర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురై రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన హరిప్రసాద్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బక్క జడ్సన్ బాధిత కుటుంబాన్ని సందర్శించి, పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని అన్నారు. కానిస్టేబుల్ పరీక్షల్లో అధికంగా మార్కులు వచ్చినప్పటికి, ఉద్యోగం రాని ఇద్దరు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పును సరిచేసి, జీవో 46 వెంటనే రద్దు చేయాలని కోరారు. మృతుడు హరి ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలన్నారు. వారి వెంట నవీన్ పట్నాయక్, తూళ్ళ రవి తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారునికి లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కడియం

ధర్మసాగర్, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి లక్ష రూపాయల చెక్కు మంగళవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. వివరాల్లోకి వెళితే ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఫరీద్ అనారోగ్య కారణాల వల్ల కొన్ని నెలల క్రితం ఒక ప్రవైట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. కాగా ఆ కుటుంబం స్థాయిని మించి ఎక్కువ మొత్తంలో వైద్యానికి ఖర్చులు అయ్యాయి. వారి కుటుంబ సభ్యులు ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ ని సంప్రదించి వారి ఆవేదన వ్యక్తపరిచారు. దీంతో ఆ కుటుంబ సభ్యుల ఆవేదన సర్పంచ్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ప్రభుత్వం తరపున వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల చెక్కు మంజూరు చేయించి, బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందడానికి కారకులైన ఎమ్మెల్యే, సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు మృతి



హసన్పర్తి, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: హసన్పర్తి మండలం ఎల్లాపూర్ శివారు బాహుపేట క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు ఒకే కుటుంబానికి చెందిన అన్నదమ్ములుగా స్థానికులు గుర్తిస్తున్నారు. హన్మకొండ జిల్లా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన బొడ్డు సుదర్శన్(58), బొడ్డు సోమయ్య(55) వారి బంధువు అంత్యక్రియలకు వెళ్లి వస్తున్న క్రమంలో ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందినట్లు చెబుతున్నారు. మృతులకు భార్య పిల్లలు ఉన్నట్లు తెలుస్తోంది.

## వ్యవసాయ పొలంలో ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి



మహబూబాబాద్ భ్యూరో, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం లాలూ తండా గ్రామపంచాయతీ పరిధిలో పొలం దున్నుతూ ట్రాక్టర్ బోల్తాపడి మంగళవారం డ్రైవర్ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం రాము తండాకు చెందిన వ్యక్తి బిచ్చ నాయక్ నారుమడి దున్నుతుండగా ఈ ప్రమాదం సంభవించి oదని తెలుపుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు




వర్ధన్నపేట, జర్నలిస్ట్ వార్త ప్రతినిధి: వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న తల్లి పోశాల రుక్కమ్మ మంగళవారం అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. సమాచారం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సంఘటనా స్థలానికి చేరుకుని, ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ ఎం.పి సిరిసిల్ల రాజయ్య, సీనియర్ నాయకులు వరద రాజేశ్వర్ రావు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు. అనంతరం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ముంజ కొమ్మాలు మృతి చెందారు. ఆయన భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ పరామర్శలో ఐనవోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మదూరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## ఉపాధి విధివిధానాలు మార్చాల్సిందే!

ఉపాధిహామీ పథకం దుబారా కాకుండా నిర్మాణాత్మక ప్రయత్నాలు సాగడం లేదు. ఈ పథకంలో కేంద్రానిదే పెత్తనం కావడంతో, రాష్ట్రాలకు భాగస్వామ్యం లేకపోవడంతో అసలు లక్ష్యం నెవేరడం లేదు. వ్యవసాయ అనుబంధ పనులను ఉపాధి హామీకి అనుసంధానం చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా ఉంది. దీనిని పక్కనపెట్టిన కేంద్రం మొత్తం పథకాన్ని నీరు కార్చేలా అనేక షరతులు, కోతలను తీసుకొచ్చిందని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శిస్తున్నాయి. నిజానికి గ్రామాల్లో కొవిడ్ కష్టకాలం తర్వతా ఉపాధి అవకాశాలు తగ్గాయి. గ్రామీణ అర్థిక వ్యవస్థ సంక్షోభంలో చిక్కుకుంటున్నది. ఈ క్రమంలో గ్రాసమస్థాయిలో పనులు పెంచడం, విస్తరించడం ద్వారా ఉపాధిహామీని బలోపేతం చేయడంతో ప్రజలకు, కార్మికులకు పనులు కల్పించాలి. అయితే కేంద్రం మాత్రం ఉపాధి హమీకి నిధులు తగ్గిస్తూ వస్తున్నదన్న విమర్శలు కూడా ఉన్నాయి మరోపైపు పెరిగిన ఎరువులు పెట్రోల్ ధరలు, ఇతర ఖర్చుల పెరుగుదల వలన వ్యసాయరంగం పంట పెట్టుబడులు పెరుగు తున్నాయి. ఈ క్రమంలో రైతులను అదుకునేందుకు వ్యవసాయంతో ఉపాధి హమీని అనసంధానం చేయాల ని డిమాండ్ చేస్తున్నారు. దేశంలో ఎక్కడా ఈ పథకంతో నిర్దుష్టమైన పనులు జరగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనిని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్న డిమాండ్ ఉన్నా పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో గత కొన్నేళ్లుగా వేలకోట్లు వృధా అవుతున్నాయి. చెరువుల పూడికతీత, వాటర్ షెడ్ల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు వ్యవసాయానికి అనుసంధానం



చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. అయితే ఇవేమీ పట్టించుకోక పోగా కొన్ని పనులపై కొర్రీలు పెడుతున్న కేంద్రం ఆ డబ్బులు వాపస్ చేయాలన్న డిమాండ్ తీసుకుని వచ్చింది. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంటల ఆరబోతకు కల్లాలను నిర్మించుకుంటే కేంద్రం అభ్యంతరం తెలిపింది. రైతులకు ఉపాధి హామీ నిధుల మళ్లింపు అంటూ దుష్ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. ఇకపోతే తీర ప్రాంతాల్లోని రాష్ట్రాల్లోలో చేపలు ఎండబెట్టుకునేందుకు ఇదే తరహా సిమెంట్ కల్లాలను ఉపాధి హామీ పథకంలో భాగంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాయి. ఇది కూడా ఓ రకంగా మంచిపనిగానే చూడాలి. కల్లాల నిర్మాణానికి, చేపలు ఎండబెట్టే వేదికల నిర్మాణానికి పెద్దగా తేడా లేదు. కానీ కేంద్రం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో గతంలో రైతులు నిర్మించుకున్న కల్లాలపై అభ్యంతరం వ్యక్తం చేసింది. నిజానికి రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉపాధిహామీ పనులతో నిర్మాణాత్మక పనును చేపట్టాలి. కార్పొరేట్లకు రాయితీల వర్షం కురిపిస్తున్న కేంద్రప్రభుత్వం పేదలకు ప్రయోజ నకారిగా ఉన్న ఉపాధి హామీ చట్టం ఉసురు తీసేందుకు ప్రయత్నించడం ఆందోళనకరం. నరేంద్ర మోడీ గద్దెనెక్కినప్పటి నుండి 'ఉపాధి' పట్ల చిన్నచూపు చూస్తున్నారని లెఫ్ పార్టీలు ఆరోపిస్తున్నాయి. కనీసం వంద రోజులైనా పని కల్పించాలని, కోరుకున్న వారందరికీ పని ఇవ్వాలనేది ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. ఇది దుర్వినియోగం అవుతోందని గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీ నియామకం జరిగింది. ఈ చట్టంలో తీసుకురావాల్సిన మార్పులు, కేటాయించే పనులు, వాటిలో తీసుకుని రావాల్సిన మార్పులు, ఖర్చులు, రాష్ట్రాల మధ్య తేడాలు లాంటి అంశాలను పరిశీలిస్తారని ప్రభుత్వం చెబుతోంది. ఉపాధి పథకం నిజంగానే దుర్వినియోగం అవుతోందన్న విమర్శలు ఉన్నాయి. ఉత్తుత్తి పనులకు కోట్లు వెచ్చించడం మంచిది కాదు. నిర్మాణాత్మక పనులు చేపడితే దేశ సంపద కూడా పెరుగుతుంది. కరోనా కాలంలో వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు నరేగా సంజీవనిగా మారింది. నగరాల్లో పనులు లేక, బతకలేక కాలినడకన బయల్దేరిన కష్టజీవికి స్వగ్రామంలో ఇంత కూడు

పెట్టింది ఈ చట్టమే. ఆ పరిస్థితుల్లో 389 కోట్ల పనిదినాలను కల్పించింది. ఆ తరువాత ఏడాది కేంద్రం పని దినాలను 363 కోట్లకు తగ్గించేసింది. 2022-23 బడ్జెట్‌లో రూ.73 వేల కోట్లే కేటాయించారు. ఇది 2021-22 సవరించిన అంచనాల కంటే 25 శాతం తక్కువ. తాజాగా నియమించిన అమర్‌జిత్ సిన్హా నేతృత్వంలోని కమిటీకి ఇచ్చిన మార్గదర్శకాలను బట్టి చూస్తే ఈ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నాలే కనిపిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. ఈ కమిటీ జనవరి నాటికి నివేదిక ఇస్తే, బడ్జెట్‌లో ఈ చట్టానికి కేటాయిస్తున్న నిధులకు మరింతగా కోత పెట్టాలని ప్రభుత్వం భావిస్తోందన్న ఆందోళన వఉంది. కేంద్రం లెక్కల ప్రకారమే దేశంలో 23 కోట్ల మంది పేదరికంలో మగ్గుతున్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు వ్యవసాయ కార్మికులు, పేదలతో పాటు పట్టణ పేదలు కూడా పనులు కల్పించి నిర్మాణాత్మక పనులు చేపడితే దేశ సంపద కూడా వృద్ధి చెందగలదు. అలాగే గ్రామాల్లో పనులను కల్పించి, అవసరమైన పనులు చేపడితే ఉపయుక్తంగా ఉంటుంది. ఈ క్రమంలో దీనిని ఆలోచన చేయాలి. ఉపాధిహామీని దేశానికి అవసరమైన పనులు చేసేందుకు ముందుకు రావాలి. ఈ మేరకు విధివిధానాలు మార్చాలి.

# తబైజూస్ ఒప్పందంపై సర్వత్రా విమర్శలు

## ట్యాబ్‌ల కొనుగోళ్లపైనా అనుమానాలు - కంపెనీకి లబ్ది చేకూర్చే పథకమంటూ ఆరోపణలు

అమరావతి,డిసెంబర్26: విద్యార్థులకు ఉచిత విద్య, ఇంగ్లీష్ మీడియం చదువులని చెబుతున్న ప్రభుత్వం ఇటీవలే ట్యాబ్‌లను కూడా పంపిణీచేసింది. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విప్లవం తెస్తామని, వాటి ఫలితాలను రాష్ట్రంలోని పేద కుటుంబాలు వచ్చే పదేళ్లలో అనుభవిస్తాయని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చెబుతున్నారు. అయితే దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. బైజూస్ అనే కంపెనీకి ప్రభుత్వం దోచి పెడుతోందని అంటున్నారు. సిపిఎం నేత మధు దీనిపై ఘాటుగానే స్పందించారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, బోధిస్తున్న టీచర్లకు మొత్తంగా 5,18,740 ట్యాబుల పంపిణీకిఇటీవలే సిఎం జగన్ శ్రీకారం చుట్టారు. బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్‌తో అందించనున్న ఈ ట్యాబుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1,466 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపారు. పిల్లలకు మరింత సులువుగా పాఠాలు అర్థమయ్యేందుకు వీలుగా ట్యాబులు అందిస్తున్నామని చెప్పారు. అసలు బైజూస్ కంటెంట్ వల్ల అటువంటి బహుళ ప్రయోజనం కలుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం కానీ, లేక సిబిఎస్‌ఇ లేదా ఇంకేదైనా శాస్త్రీయ అధ్యయనం చేసే సంస్థగానీ నిర్ధారించిన దాఖలాల్లేవు. కంటెంట్ విషయంలో ఎవరితోనైనా సంప్రదించివుంటే ఆ విషయాన్నైనా బయటపెట్టాలి కానీ సర్కారు అదీ చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఏకపక్షంగా బైజూస్ కంపెనీని ఎంపిక చేసుకొని, వందల కోట్ల రూపాయలు దానికి కుమ్మరించిందని సిపిఎం నేత మధు విమర్శించారు. ఈ నేపథ్యంలోనే దివాళా తీసిన సంస్థకు సిఎం మార్కెటింగ్ మేనేజర్‌లాగా వ్యవహరిస్తున్నారన్న



విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ విద్యపై బైజూస్ పెత్తనాన్ని అంగీకరించడం ప్రమాదకరం అని కూడా అంటున్నారు. ట్యాబుల కొనుగోలు సందర్భం గా నిర్ణయించిన ప్రమాణాల విషయంలోనూ వస్తున్న ఆరోపణలతో కొన్ని సందేహాలు తలెత్తుతున్నాయి. అనేక రాష్ట్ర ప్రభుత్వాలు, కొన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థలూ కొనుగోలు చేసే ట్యాబులకు ఎనిమిది అంగుళా ల సైజుకు పైబడాలన్న నిబంధన అమలు చేస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాన్ని 8.7 అంగుళాలుగా నిర్ణయించడం మూలంగా ఒక్క కంపెనీకి మాత్రమే అర్హత కలిగించిందన్న అంశం కూడా విమర్శలు వస్తున్నాయి. టెండర్ విషయంలో లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ లేదని ఇతర కంపెనీలు లబోదిబోమంటున్నాయి. బైజూస్ కంపెనీ అనైతిక వ్యవహారాలు ప్రస్తుతం ఎన్‌సిపిసిఆర్ విచారణ పరిధికి వెళ్లాయి. ట్యాబుల్లో ప్రీలోడ్ చేసిన కంటెంట్ నాణ్యత ఎక్కడా నిగ్గు తేలలేదు. వాటితోబాటు ట్యాబుల కొనుగోలు విషయంలోనూ అనుమానాలు రేకెత్తాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పథకం అమలును నిలుపు చేయాలన్న డిమాండ్లు వస్తున్నాయి. ప్రభుత్వ బడుల్లో డిజిటల్ విప్లవం తెస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబుల్లో లోడ్ చేసిన స్టడీ మెటీరియల్ నాణ్యత, వాటి కొనుగోలు వ్యవహారం, బైజూస్ కంపెనీ అనుసరించిన తప్పుడు పద్ధతులపై వస్తున్న మీడియా కథనాలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. పిల్లలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లను అక్రమంగా కొనుగోలు చేసి, తల్లిదండ్రులను బైజూస్ బెదిరిస్తోందని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒత్తిడి చేసి కోర్సులను కొనుగోలు చేయించడం, నిబంధనలకు విరుద్ధంగా ఫోన్ నెంబర్లను సంపాదించడం లాంటి అతిక్రమణలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. బైజూస్ సంస్థ రుణ ప్రాతిపదికన సైతం తల్లిదండ్రులతో ఒప్పందాలు చేసుకుంటోందని, ఎవరైనా తిరిగి తమ మొత్తాన్ని ఇవ్వాలని, ఈ ఒప్పందం నుంచి వెనక్కు వెళ్లిపోతామని కోరినా అంగీకరించకుండా వేధింపులకు గురిచేస్తోందని తెలిపారు. తాము దోపిడీకి గురయ్యామని, మోసపోయామని పలువురు తల్లిదండ్రులు కమిషన్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల వరకు కాంగ్రెస్‌కు అనుకూలమే

## ఇప్పటికిప్పుడు బిఆ-ఎస్‌కు కలసి వచ్చే పరిస్థితి లేనట్లే

హైదరాబాద్,డిసెంబర్26: వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు ప్రజల్లో ఊపు కొనసాగించేలా కాంగ్రెస్ పక్కా ప్లాన్‌తో వెళు తోంది. గెలిచిన ఊపును కొనసాగిస్తూనే ఎంపి ఎన్నికల్లో వీలైనన్న ఎక్కువ సీట్లు దక్కించుకునే ప్రయత్నంలో ఉంది. ఈ క్రమంలో ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేసే బృహత్తర కార్యక్రమం నిత్యం ప్రజల్లో కొనసాగేలా ప్రణాళికలు రచిస్తోంది. దీనికితోడు కెసిఆర్‌పై ఉన్న వ్యతిరేకత ఇప్పటికిప్పుడు చల్లారక పోవచ్చు. కెటిఆర్ ఎన్ని ప్రజెంటేషన్లు ఇచ్చినా ప్రజల్లో నమ్మకం కలగదు. దానికి కొంత సమయం పడుతుంది. అప్పటి వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ హవా సాగనుంది. ఈ క్రమంలో పా÷-లమెంట్ ఎన్నికలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంఆనే ఉంటాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు అనేకులను బిఆర్ఎస్ వదులుకుంది. కొందరిని ఇతర పార్టీల నుంచి బలవంతంగా రప్పించుకుంది. అయితే వాడుకుని వదిలేసే రకం అన్న పేరు కెసిఆర్‌కు ఉంది. కెసిఆర్‌తో ఉద్యమ సమయంలో ఉన్న నేతలు ఎవరు కూడా ఇప్పుడు లేరు. అలాగే అనేకులు ఎన్నికల ముందు పార్టీని వదిలి వెళ్లారు. అంతే కాదు కొందరు సీనియర్ నేతలను వదులుకున్నారు. జూపల్లి కృష్ణారావు, పొంగులేటి, తుమ్మల సహా అనేక మందిని వదులుకున్నారు. వారి వల్ల పది సీట్ల వరకూ కోల్పోయారు. అధికారానికి కూడా దూరం అయ్యారు. ఆ నేతల బలాన్ని ఎందుకు కేసీఆర్ గుర్తించలేకపోయారన్నది అర్థం కాని విషయం. కాంగ్రెస్ తరపున గెలిచి వచ్చిన వారందరికీ టిక్కెట్లు ఇచ్చారు. సబితా ఇంద్రా రెడ్డి, సుధీర్ రెడ్డి లాంటి వారు తప్ప అందరూ ఓడిపోయారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం అని ప్రజల్లో నిగూఢంగా ఉన్న కోరికను వెలికి తీయడానికి ఆయనకు చాలా సమయం పట్టింది. ఎలాంటి సెంటిమెంట్ లేకుండా ప్రజల్ని తన వైపు చూసేలా చేసుకోవడం అంత తేలిక కాదు. అందినీ వదులకోవడం, కొందరని దూరం పెట్టడం వల్ల ఉత్పన్నమైన ప్రమాదాన్ని కేసీఆర్ ఇప్పుడు ఎదుర్కొంటున్నారు. ఆయన ప్రాధాన్యం మసకబారిపోతుంది. మొత్తంగా కేసీఆర్ చాణక్యం పతనానికి కారణం అయింది. కేసీఆర్ తనపై అతి విశ్వాసంతో ప్రజలు తాను ఏం చేసినా అంగీకరిస్తారన్న భావనతో వేసిన అడుగులే ఆయనను విజేత స్థానం పరాజితగా నిలిపింది. కేసీఆర్ జాతీయ రాజకీయాల ఆశలన్నీ కుప్పకూలిపోయాయి. ఇప్పుడు సొంత రాష్ట్రంలో పార్లమెంట్ సీట్ల కోసం కిందా మీదా పడాల్సిన వస్తోంది. అధికాంలో కాంగ్రెస్ ఉండడం వల్ల పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు అంత సునాయాసం కాదు. ఎందుకంటే అసెంబ్లీ ఎన్నికల ఫలితా ఊపు మరో ఆరు నెలల వరకు ఉంటుంది. ఇకపోతే బీజేపీ తన విజయాన్ని తానే చేజేతుగా పోగొట్టుకుంది. ఇప్పుడు ఎంపి ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. అయితే మారిన పరిస్థితుల్లో రెండు పార్టీలకుఎంపి సీట్లు గెలవడం అంత సులువు కాదు. బండి సంజయ్‌ను తెలంగాణ బీజేపీ చీఫ్‌గా తొలగించక ముందు బీజేపీ దూకుడు మీద ఉండేది.

కానీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి త్రిముఖ పోరులో అధికారం కోసం పోటీ పడాల్సిన కీలక సమయంలో కాడి వదిలేసినట్లు అయ్యింది.కాంగ్రెస్ అవకాశాన్ని అంది పుచ్చుకుంది. ఇప్పుడు హామీలను చకచకా అమలు చేస్తోంది. ప్రజల్లోకి చొచ్చుకుని వెళుతుంది. మొత్తంగా 2023 తెలంగాణ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి విజేతగా దూసుకుని వచ్చారు. మళ్లీ కొత్త ఏడాది వచ్చేస్తోంది. కొత్త పోటీలు తీసుకు వస్తుంది. మార్చి, ఏప్రిల్‌లోనే లోక్ సభ ఎన్నికలు ఉన్నాయి. అందులో విజేతలుగా నిలిస్తే.. ఇప్పటి ఫలితాలకు ప్రయోజనం ఉంటుంది. అయితే అప్పటి వకు కాంగ్రెస్ విజయయాత్రను కొనసాగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# మహిళా టెక్కీ హత్యకు కారణం ఇదే !

చెన్నై: సంచలనం రేపిన చెన్నై టెక్కీ హత్య కేసులో పోలీసుల దర్యాప్తు జరుగుతోంది. దర్యాప్తులో కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. టెక్కీ నందిని(26) వేరే వ్యక్తితో చనువుగా ఉంటోందన్న అసూయతోనే ఆమె స్నేహితుడు వెట్రిమారన్ ఈ దారుణ హత్యకు పాల్పడ్డట్టు పోలీసులు ప్రాథమికంగా తేల్చారు.నందిని, నిందితుడు వెట్రిమారన్ ఇద్దరు చిన్ననాటి స్నేహితులు. వీరిద్దరూ కలిసి ఒకే స్కూల్‌లో చదివారు. చదువు అనంతరం ఇద్దరూ చెన్నై వచ్చి ఒకే కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు. అయితే నిందితుని పాత పేరు మహేశ్వరి. కేవలం నందినిని పెళ్లి చేసుకోవాలనే ఉద్దేశంతోనే కొన్ని నెలల క్రితం అతడు లింగ మార్పిడీ సర్జరీ చేయించుకుని వెట్రిమారన్‌గా మారాడు.ఇద్దరూ ప్రస్తుతం పనిచేస్తున్న కంపెనీలో నందిని కొంతకాలంగా వేరే వ్యక్తితో చనువుగా ఉంటోందని, ఈ విషయంలో తాను తట్టుకోలేకే ఆమెను హత్య చేసినట్లు వెట్రిమారన్ పోలీసులకు చెప్పాడు. నందినిని హతమార్చాలనే ఉద్దేశంతోనే ఈ నెల 23న రాత్రి బర్త్ డే గిఫ్ట్ ఇస్తానని పిలిచి చైన్‌తో గొంతు నులిమి, బ్లేడ్‌తో కోసి నిప్పంటించాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ నందిని






మరణించింది. ఈ కేసులో పోలీసులు వెట్రిమారన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# 'కశ్మీర్‌కూ గాజా గతే..'

## ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలు

శ్రీనగర్: భారత్, పాకిస్థాన్‌లు చర్చల ద్వారా వివాదాలకు ముగింపు పలకకపోతే కాశ్మీర్‌కు గాజాకు పట్టిన గతే పడుతుందని నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా అన్నారు.పూంచ్ జిల్లాలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ఇటీవల ఐదుగురు ఆర్మీ జవాన్లు మరణించారు. మరుసటి రోజు ఆర్మీ జరిపిన కాల్పుల్లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనల నేపథ్యంలో ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

'మన స్నేహితులను మనం మార్చగలం. కాని మన పొరుగు వారిని మార్చలేమని అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పారు. మనం మన పొరుగువారితో స్నేహ పూర్వకంగా ఉంటే, ఇద్దరూ అభివృద్ధి చెందుతారు.
ప్రస్తుతం యుద్ధం సరైన విధానం కాదు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ అన్నారు' అని గుర్తు చేశారు.



'పాకిస్థాన్‌కు త్వరలో నవాజ్ షరీఫ్ ప్రధాని అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇండియాతో చర్చలు జరపడానికి తాము సిద్ధమేనని ఇప్పటికే స్పష్టం చేశారు. కానీ మనమే చర్చలకు సిద్ధంగా లేము. ఒకవేళ చర్చల్లో సరైన ఫలితం రాకపోతే.. కశ్మీర్‌కు గాజాకు పట్టిన గతే పడుతుంది.' అని ఫరూక్ అబ్దుల్లా హెచ్చరించారు.భారత ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే సోమవారం జమ్మూ కాశ్మీర్‌లోని రాజౌరీ, పూంచ్ జిల్లాలను సందర్శించారు. ఉగ్రవాదులకు రహస్య ప్రదేశాలుగా మారిన గుహలను కూల్చివేయాలని సైనికులను ఆదేశించారు. ఆ ప్రాంతంలో భద్రత ఏర్పాట్లను ఆయన సమీక్షించారు.

# ప్రధానిగా ఖర్గే పేరు...

## ఇండియా కూటమిలో చీలిక?

ఢిల్లీ: ఇండియా కూటమి తరుపున పీఎం అభ్యర్థిపై ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. 1977 నాటి లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థి పేరును ఖరారు చేయకుండానే ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు.
2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇండియా కూటమి తరుపున ప్రధాని అభ్యర్థి ఎవరనే అంశంపై శరద్ పవార్ స్పందించారు.

'1977 ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత మొరార్జీ దేశాయ్ ప్రధానిగా అయ్యారు. ప్రధాని అభ్యర్థి పేరును ముందే ప్రకటించకున్నా ఎలాంటి ఇబ్బంది కలగలేదు. ప్రజలు మార్పును కోరుకు న్నారు. కొత్త వ్యక్తులు ప్రధానిగా అయ్యారు.' అని పవార్ అన్నారు. అయితే.. ఇండియా కూటమి తరుపున ప్రధాని అభ్యర్థిగా కాంగ్రెస్ చీఫ్



మల్లికార్జున ఖర్గే పేరును పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సహా కొన్ని పార్టీలు ఇప్పటికే సూచించాయి.

శరద్ పవార్ వ్యాఖ్యలపై బీజేపీ అధికార ప్రతినిధి షెహబాద్ పూనావాలా స్పందించారు. దీదీ పేర్కొన్న ప్రధాని అభ్యర్థిపై కాంగ్రెస్ కూడా సంతోషంగా లేదని అన్నారు. ఇండియా కూటమిలో చీలిక స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు.




# అంబజీపేట మ్యారేజి బ్యాండు

కలర్‌ఫొటో ఫేం సుహాస్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రాల్లో ఒకటి అంబాజీపేట మ్యారేజి బ్యాండు. దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో శివానీ నగరం హీరోయిన్‌గా నటిస్తోంది.

మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ సినిమాపై అంచనాలు అమాంతం పెంచుతున్నాయి. ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన గుమ్మా సాంగ్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ సినిమా రిలీజ్ అప్‌డేట్‌పై క్లారిటీ ఇచ్చేసింది




సుహాస్ టీం. మూవీని వచ్చే ఫిబ్రవరి 2న విడుదల చేస్తున్నట్టు తెలియజేస్తూ కొత్త పోస్టర్‌ను షేర్ చేశారు. ఈ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. హీరోహీరోయిన్ల మధ్య సరదా లవ్ ట్రాక్‌తో సాగుతున్న గుమ్మా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఇంప్రెస్ చేస్తుండగా.. మేకింగ్ వీడియో సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.

సుహాస్ టీజర్‌లో ఓ వైపు హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా ఫన్, సీరియస్‌గా ఎంటర్‌టైన్ చేయనున్నట్టు తెలియజేశాడు డైరెక్టర్. హీరోహీరోయిన్ల ఫన్నీ లవ్ ట్రాక్, ఇతర సీరియస్ అంశాల చుట్టూ తిరిగే స్టోరీతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేశాడు.

సుహాస్ అండ్ మ్యారేజ్ బ్యాండ్ టీం సాగించే ఫన్ రైడ్‌తో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో తెలిసిపోతుంది. ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి.




# విడుదలకు సిద్ధంగా డెవిల్

సినీ లవర్స్.. ఈ డిసెంబర్ నెలను ఎంతగానో ఎంజాయ్ చేశారు. పాన్ ఇండియా రేంజ్‌లో యానిమల్, డంకీ, సలార్ వంటి భారీ బడ్జెట్ చిత్రాలు విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు అందరి దృష్టి నందమూరి కళ్యాణ్ రామ్ స్పై థ్రిల్లర్ 'డెవిల్' సినిమాపై పడింది. ఈ ఏడాది భారీ అంచనాలతో వచ్చిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు అలాంటి అంచనాలతో 'డెవిల్' రానుండట తో అందరిలో ఆసక్తి నెలకొంది.గత ఏడాది బింబిసార వంటి సోషియో ఫాంటసీ చిత్రంతో బ్లాక్ బస్టర్ సాధించాడు కళ్యాణ్ రామ్. ఈ ఏడాదిని 'డెవిల్'తో ఘనంగా పూర్తి చేయాలనుకుంటున్నాడు. ఇప్పటికే సినిమా నుంచి విడుదలైన పాటలు, టీజర్, ట్రైలర్‌లకు అద్భుత స్పందన లభించింది. బ్రిటీష్ కాలంలో గూఢచారి ఎలా ఉండేవారనే విషయాన్ని అసలు ఎవరూ ఊహించలేరు. అలాంటి కొత్త విషయాన్ని డెవిల్ మూవీలో ఆవిష్కరిస్తుండటం విశేషం. సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం యు/ఎ సర్టిఫికేట్‌ను పొందింది. 2 గంటల 26 నిమిషాలుగా డెవిల్ రన్ టైమ్‌ను ఫిక్స్ చేశారు. ప్రతి ఫ్రేమ్‌ని రిచ్‌గా అప్పటి బ్రిటీష్ కాలాన్ని ఆవిష్కరిస్తూ రూపొందించారు. మేకింగ్ పరంగా బడ్జెట్ విషయంలో నిర్మాత అభిషేక్ నామా ఎక్కడా రాజీపడలేదని స్పష్టమవుతోంది. సౌందర్ రాజన్ సినిమాటోగ్రఫీ, గాంధీ నడికుడికర్ ఆర్ట్ వర్క్ ఆకట్టుకుంటున్నాయి. హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం వీటన్నింటినీ నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా ఉంది. డెవిల్ సినిమా ఈ నెల 29న తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే,




# పుష్ప-2 షూట్‌లో బిజీగా అల్లు అర్జున్

## తదుపరి చిత్రంపై ఇప్పటి నుంచే ప్లాన్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో చిత్రీకరణ జరుగుతోంది. జాతర నేపథ్యంలో సాగే పాటను చిత్రీకరిస్తున్నారు. అల్లు అర్జున్, రష్మిక మందన్నాపై ఈ పాటను చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న విడుదల చేసేలా షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్నారు. పుష్ప-2 తర్వాత బన్నీ చేయబోయే చిత్రం గురించి ఓ ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతోంది. జవాన్ తో సూపర్‌హిట్ అందుకున్న యంగ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ నెక్స్ట్ ప్రాజెక్ట్ ఉంటుందని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ఉండబోతోందట. ఇందులో బన్నీ ఓ కొత్త లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. వచ్చే ఏడాదిలో ఈ చిత్రం ప్రారంభించాలని అట్లీ అనుకుంటున్నారట. ప్రస్తుతం దీనిపై చర్చలు జరుగుతున్నాయనీ.. త్వరలోనే దీనికి సంబంధిత వార్తలు వెల్లడించనున్నారని టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' షూటింగ్ పూర్తి కాగానే అట్లీ ప్రాజెక్ట్‌పై బన్నీ పూర్తి దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. 'జవాన్' విజయం సాధించిన సందర్భంగా అల్లు అర్జున్ జవాన్ టీమ్‌ను అభినందిస్తూ ట్వీట్ చేశారు. ఆ పోస్ట్‌కు అట్లీని, మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ధ్‌ను ట్యాగ్ చేసి 'నా సినిమాకు కూడా ఇలానే మ్యూజిక్ అందించాలని పేర్కొన్నారు.

# క్లీంకారతో బిజీగా చెర్రీ దంపతులు


రామ్ చరణ్ , ఉపాసన కామినేని దంపతులు ఇప్పుడు క్లీంకారతో బిజీగా ఉన్నారు. వీళ్ళిద్దరూ చాలామంది దంపతులకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. అలాగే ఇద్దరూ తమ వ్యక్తిగత పనులతో ఎంతో బిజీగా ఉంటూ కూడా పాప క్లీంకార కోసం ఇద్దరూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారు. అలాగే పండగలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కాలం గడుపుతున్నారు, అందుకే వీళ్ళిద్దరూ బెస్ట్ కపుల్ అనే కాకుండా, బెస్ట్ పేరెంట్స్ అని కూడా అందరూ అంటున్నారు. క్రిస్మస్ పండగ సందర్భంగా రామ్ చరణ్, ఉపాసన ఇద్దరూ తమ పాపతో ఈ పండగని ఆనందంగా జరుపుకున్నారు. ఉపాసన తన ఇన్ స్టాగ్రామ్ లో కొన్ని ఫోటోస్ షేర్ చేశారు. అందులో రామ్ చరణ్, ఉపాసన పాపతో వున్న ఫోటోస్ కాకుండా, అల్లు అర్జున్, స్నేహ దంపతులతో వున్న ఫోటోస్ కూడా షేర్ చేశారు. అలాగే మెగా కుటుంబానికి సంబదించిన అందరితో క్రిస్మస్ పండగ ఎంత బాగా చేసుకున్నారు



అన్న విషయం కూడా చెప్పడానికి అందరితో ఒక ఫోటో షేర్ చేశారు. స్నేహితురాలు అయిన నమ్రత శిరోద్కర్ తో కూడా వున్న ఫోటోని షేర్ చేశారు ఉపాసన. కుమార్తెతో వున్న ఫోటో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది అని అంటున్నారు.

# రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్

టాలీవుడ్‌లో త్వరలో సందడి చేయబోతున్న క్రేజీ కాంబోల్లో ఒకటి అక్కినేని నాగచైతన్య -చందూ మొండేటి. తాజాగా ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తండేల్ మూవీ చేస్తున్నారని తెలిసిందే. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో చైతూ మాస్ లుక్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. లైట్స్ ఆన్.. స్టార్ట్ కెమెరా.. యాక్షన్ అంటూ తండేల్ షూటింగ్ మొదలుపెట్టేసింది చైతూ టీం. నాగచైతన్య, ఇతర నటీనటులపై వచ్చే సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. తండేల్‌లో లవ్‌స్టోరీ తర్వాత చైతూ, సాయిపల్లవి కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయిగా కనిపించనుంది. ఇప్పటికే తెలంగాణ యాసలో వినోదాన్ని పంచిన సాయిపల్లవి.. ఈ సారి శ్రీకాకుళం యాసలో పక్కా విలేజ్ గాళ్‌గా ఎలా అలరిస్తుందనేది చూడాలి మరి. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా ఈ చిత్రం వస్తున్నట్టు సమాచారం. చైతూ కెరీర్‌లోనే అత్యధికంగా రూ.70 కోట్ల భారీ బడ్జెట్‌తో వస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్.




తండేల్‌కు అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. టాప్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు.

కార్తికేయ, సవ్యసాచి, కార్తికేయ 2, ప్రేమమ్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న చందూమొండేటి నుంచి వస్తున్న సినిమా కావడం.. శ్రీకాకుళం బ్యాక్ డ్రాప్ స్టోరీ అవడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోతున్నాయి.